


నేటి దినపత్రిక
# సూర్య
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
శనివారం | 27 | జనవరి | 2024 | పేజీలు : 10



## బెదిరిస్తే భయపడం

చోట నయీమ్‌గా తీన్మార్ మల్లన్న

కాళేశ్వరంపై అబద్దాల ప్రచారం

బీజేపీ నాయకురాలిగా మాట్లాడుతున్నారు

కాంగ్రెస్, బీజేపీ మిలాఖత్ అని అర్థం అవుతోంది

గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

## సమరయోధుల త్యాగ ఫలం నేటి గణతంత్ర సంబరం

గాంధీ, అంబేత్కర్ విగ్రహాలను పూలమాల వేసి నివాళులర్పించిన మంత్రి సీతక్క

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క

6లో



## గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విషాదం

జెండావిష్కరణలో ఇద్దరు మృతి, ఒకరికి తీవ్ర గాయాలు





3లో



జనగామ: మినీ స్టేడియం, ధర్మకంచలో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించిన కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య



ములుగు: ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగాలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



### హనుమకొండ : వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జనవరి 26, మేజర్ న్యూస్ : ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా జిల్లా ముందుకు వెళ్లుతున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. 75వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి మిగతా 2లో..

# త్రివర్ణ శోభితం

## ఉమ్మడి జిల్లాలో సాదాసిదాగా గణతంత్ర దినోత్సవం

### కలెక్టరేట్‌ల వద్ద జెండా అవిష్కరించిన కలెక్టర్లు

### త్యాగధనుల అకాంక్షను నెరవేర్చాలని పిలుపు



భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా గణతంత్ర వేడుకలు వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే



వరంగల్: ఘనంగా గణతంత్ర వేడుకలు వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



మహబూబాబాద్: అంగరంగ వైభవంగా గణతంత్ర వేడుకలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

# అంగరంగ వైభవంగా గణతంత్ర వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్



మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి 26, మేజర్ న్యూస్ (సూర్య):75వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గణతంత్ర దినోత్సవ వేడుకలనుఅంగరంగ వైభవంగా నిర్వహించారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు.ఈ వేడుకల్లో ఎమ్మెల్యే మురళి నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, అడిషనల్ కలెక్టర్, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో సంగ్రామ్ సింగ్ పాటిల్ జీ జాతీయ జెండాను ఎగురవేశారు. బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంపీ మాలోత్ కవిత జాతీయ జెండాను ఎగురవేశారు. ఎమ్మెల్సీ తక్కెళ్ల పల్లి రవీందర్,బీఆర్ ఎస్ నాయకులు ఉన్నారు.

# బెదిరిస్తే భయపడం

జనగామ ప్రతినిధి జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య): నా మీద కక్ష సాధించాలని ప్రతి రోజు ఏదోక కేసు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు..ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసి కేసులు పెట్టినా నేను భయపడే ప్రసక్తే లేదని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ ఎస్ పార్టీ కార్యలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ముందుగా పద్మశ్రీ అవార్డు పొందిన గడ్డం సమ్మయ్యకి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..గవర్నర్ బీజేపీ నాయకు రాలిగా మాట్లాడు తున్నారు.రాజీనామా చేసి బీజేపీ తరపున పోటీ చేసుకోవచ్చని ఏద్దేవా చేశారు..ఇది చాలా శోచనీయమన్నారు. మేధావులు, ప్రజాస్వాముకవాదులు ఇది ఖండించాలి. కాంగ్రెస్, బీజేపీ మిలాఖత్ అని అర్థం అవుతుందన్నారు.. కోదండరాం ఓకే చేసి దాసోజు శ్రవణ్ ఎందుకు చేయలేదని ఈ సందర్బంగా ప్రశ్నించారు. దాసోజు శ్రవణ్ ఇంటలరక్చువల్ కాకుండ కోదండరామ్ ఎలా అయ్యారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ షెడ్యూల్ రెండు విడతలుగా ఇవ్వడమే మిలాఖత్ అవ్వడం అని క్లియర్ గా అర్థమైందన్నారు. పక్షపాతవైఖరితో వ్యవహరిస్తుందన్నారు. వ్యక్తిగతంగా కౌశిక్ రెడ్డి మీద మాట్లాడడం సరికాదన్నారు. గత ప్రభుత్వం 1,75 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసింది.. కావాలంటే శాఖలవారీగా వివరాలు ఇస్తామన్నారు. టీఎస్పీఎస్సీ లో కూడా పొలిటికికల్ వాళ్ళను తీసుకున్నారు.మాకు తీసకువద్దని చెప్పి మీరు రిటైర్డ్ వాళ్లను ఎలా తిసుకున్నారని ప్రశ్నించారు. గవర్నర్ ఇవన్నీ చూడాలని గుర్తు చేశారు..ఒక సీఎం మాట్లాడే బాషనేనా.మామూలు కార్యకర్త కూడా అలా మాట్లాడడు.కాళేశ్వరం మీద పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారు.1,25 లక్షల ఎకరాలకు నీళ్లు విడుదల చేశా అన్నారు. ఒక మంత్రి 50 వేల ఎకరాలకు రాలేదు అంటున్నారు..సీఎం, మంత్రుల బాష, భయపెట్టడం మంచిది కాదు. అధికారం వచ్చింది ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుంటే చెల్లదు.తీన్మార్ మల్లన్న అనే వ్యక్తిని చోటా నయీమ్ ను తయారు చేస్తున్నారు. నామీదే కేసుకు పెడుతు న్నారంటే పేదల పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ ప్రజలకు సేవ చేయడానికి ఎన్ని కేసులు ఎదురైనా భయపడను.పిచ్చి వేషాలు వేస్తే జనాలు సహించరన్నారు.. ముఖ్యంగా గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోస్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ జిల్లా గ్రంధాల చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, జడ్పిటిసి బొల్లం అజయ్, జనగామ మున్సిపల్ చైర్మన్ పోకల జమున, టిఆర్ఎస్ మహిళా పట్టణ అధ్యక్షురాలు పల్లవి, సేవెళ్ళ సంపత్ తదితరులు పాల్గొన్నారు,

# ప్రజల సంక్షేమమే లక్ష్యం

మహాలక్ష్మీ పథకం ద్వారా 43లక్షల
39 వేల 704 మంది ఉచితంగా ప్రయాణం

ప్రజా పాలన కార్యక్రమం ద్వారా
2లక్షల 50 వేల 367 దరఖాస్తులు స్వీకరించాం

రాజీవ్ ఆరోగ్య శ్రీలో ఇప్పటి వరకు 11, 416
వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వ ఖర్చుతో ఉచితంగా
శస్త్ర చికిత్సలు చేయించాం

యాసంగిలో ఇప్పటి వరకు 97వేల 257 మంది రైతులకు
45 కోట్ల 40 లక్షల పంట పెట్టుబడులు అందించాం

152 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 159 కోట్ల
రూపాయలు రైతులకు చెల్లించాం

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్







మొదటి పేజీ తరువాయి..

ఆలరించిన సంస్కృతిక కార్యక్రమాలు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తో కలిసి పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనం తరం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యాచరణతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని చెప్పారు. డిసెంబర్: 9 నుండి ఇప్పటి వరకు జిల్లా లో మహాలక్ష్మి పథకం ద్వారా 43 లక్షల 39 వేల 704 మంది మహిళలు జీరో టికెట్ ద్వారా ఉచితంగా ఆర్టిసి బస్సుల్లో ప్రయాణించారని తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా నూతన ప్రభుత్వం పారదర్శక పాలన అందించ డానికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్ర మాన్ని చేపట్టినట్లు చెప్పారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రజల నుండి 2లక్షల 50 వేల 367 దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పా రు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్లైన్‌లో నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రజావాణి కార్యక్రమం జిల్లా కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్‌లో ప్రతి సోమవారం ప్రజలు తమ సమస్యలను, వినతులను తెలియచేసేందుకు ప్రజా వాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందిన దరఖాస్తులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో ప్రతి మంగళ, శుక్ర వారల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నారని చెప్పారు. ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించే దిశగా రూపకల్పన చేసిన రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా అర్హులైన వారందరికి 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు.జిలాల్లో ఇప్పటి వరకు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రిలో 11,416 వ్యాధిగ్రస్తులకు 24 కోట్ల 11 లక్షల 91 వేల 697 రూపా యలు ప్రభుత్వం ఖర్చు చేసి నెట్ వర్క్ ఆసుప్రతిలో ఉచితంగా శస్త్ర చికిత్సలు జరిగాయ ని చెప్పారు. వ్యవసాయ శాఖ రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్ తో పాటు రైతు భరోసా పథకం అమలుకు అన్ని చర్యలు తీసుకుంటు న్నామని పేర్కొన్నారు. సన్నకారు రైతుల ఖాతాల్లో రైతు భరోసా పథకం నిధులు జమ చేసిందని 2లక్షల రుణమాఫీ సంబంధించిబ్యాంకులతో సంప్రదింపులు జరుగుతున్నాయని తెలిపారు.యాసంగిలోఇప్పటి వరకు 97వేల 257 మంది రైతులకు 45 కోట్ల 40 లక్షలు పంట పెట్టబడి ని రైతులకు అందించినట్లు చెప్పారు. ఖరీఫ్‌కు సంబంధించి 152 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 77,380 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 16వేల 834 మంది రైతుల నుండి కొనుగోలు చేసి 159 కోట్ల రూపాయలను రైతులకు అన్లైన్ ద్వారా చెల్లించినట్లు తెలిపారు. వివిధ శాఖ ల ద్వారా చేపట్టిన అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని కలెక్టర్ వివరించారు. అనంతరం కలెక్టర్ స్వాతంత్ర్య సమరయోధులకు శాలువలతో ఘనంగా సన్మానించారు.

### ఆలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు...

రిపబ్లిక్‌డే వేడుకలసందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అహుతులను ఆలరింపచేశాయి. ఎద నిండా దేశభక్తి భావాన్ని నింపుకొని పలు గీతాలకు తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిడబ్ల్యూఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, మహేందర్ జి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, వరంగల్ సెంట్రల్ డిసిపి ఎంఎ బారి ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 26 మేజర్ న్యూస్: భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిని, జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే, జిల్లా అదనపు కలెక్టర్ కె. వెంకటేశ్వర్లు తో కలిసి టి.ఎస్.ఎస్ కళాకారులు, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. నలుగురు స్వాతంత్ర సమరయోధులు మేరుగు భావనా ఋషి, దిందిగాల చంద్ర లింగం, వెంగల రుక్కమ్మ, బర్ర రాజవీరులను శాలువాతో సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందించారు. జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రశంస పత్రాలను, మెడల్స్ ను అందజేశారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళా స్వశక్తి సంఘాల మహిళలకు 130 కుట్టు మిషన్లను పంపిణీ చేశారు, కులాంతర వివాహాలు చేసుకున్న నాలుగు జంటలకు ప్రభుత్వం నుండి రెండు లక్షల రూపాయల ఆర్థికంగా సహాయం చెక్కులను అందించారు. స్టేడియం ఆవరణలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, వైద్య ఆరోగ్యశాఖ వారు ఏర్పాటుచేసిన స్టాల్స్ ను ప్రారంభించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, ఆర్డీవో రమాదేవి,తో పాటు జిల్లా అధికారులు,కాటారం భూపాలపల్లి డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, ఇతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# రాజ్యాంగం హక్కులను ప్రతి ఒక్కరికి అందించడమే లక్ష్యం

**గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించిన జిల్లా ఎస్పీ డా. శబరిష్**

**ఓఎస్డి కార్యాలయం, హెడ్ క్వార్టర్స్‌లో జెండా అగురవేసి గౌరవ వందనం తెలిపిన అదనపు ఎస్పి సదానందం**



ములుగు, సూర్యప్రతినిధి జనవరి 26 (మేజర్ న్యూస్): రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరికి అందించడమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ పిలుపునిచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గణ తంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ జిల్లాలోని పోలీస్ సిబ్బందితో కలిసి మువ్వన్నెల జెండాను ఏగురవేసి సిబ్బందితో కలిసి గణతంత్ర వేడుకలను కన్నులపండుగగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ మన భారత గడ్డమీద పుట్టిన ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవించడానికి, హక్కులను పొందడానికి, సమన్యాయాన్ని, అందరూ చదువుకునే అర్హతని కల్పించింది మన భారత రాజ్యాంగమని అంతటి గొప్ప రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 1950 జనవరి 26 ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకుంటూ దేశం అభివృద్ధికి పాటుపడాలని తెలియచేస్తూ ములుగు జిల్లా ప్రజలకు అధికారులకు సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి అశోక్ కుమార్, అదనపు ఎస్పి సదానందం, డిఎస్పి ములుగు రవీందర్, సిఐ, ఎస్ఐ, అధికారులు, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.





భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ ఖుష్ మహల్ మైదానంలో ఘనంగా జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.



# గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విషాదం

**జెండావిష్కరణలో ఇద్దరు మృతి, ఒకరికి తీవ్ర గాయాలు**

ములుగు, సూర్య ప్రతినిధి జనవరి 26 (మేజర్ న్యూస్): గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ములుగులో విషాదం నెలకొంది. జాతీయ జెండా ఆవిష్కరించేందుకు శివాలయం ఎదురుగా యువకులు సమాయత్తం అవుతున్న క్రమంలో జెండా పైపును అమర్చుతుండగా 11కేవీ విద్యుత్ తీగలు తగిలి ముగ్గురు యువకులకు షాక్ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతిచెందగా, మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ములుగు జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఇద్దరు మృతిచెందారు. స్థానికుల కథనం ప్రకారం ములుగులోని శివాలయం ఎదురుగా యువకులు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నారు. ఉదయం 9గంటల ప్రాంతంలో బోడ అంజిత్ కుమార్ (28), ల్యాడ విజయ్ (25), బోడ కళ్యాణ్ తోపాటు మరికొంతమంది యువకులు కలిసి జెండా కోసం ఇనుక పైపును నిలబెట్టే పనుల్లో ఉన్నారు. అయితే జెండా గద్దెపైనే 11కేవీ విద్యుత్ వైర్లు ఉన్నాయి. వైర్లను గమనించకుండా పైపును పైకి ఎత్తుతున్న క్రమంలో విద్యుత్ తీగలు ఇనుక పైపుకు తగిలి షాక్ కొట్టింది. ఈ ప్రమాదంలో అంజిత్, విజయ్, కళ్యాణ్ తీవ్రంగా గాయపడ్డారు. ముగ్గురిని స్థానికులు జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ అంజిత్, విజయ్ మృతిచెందారు. కళ్యాణ్ చేతులకు తీవ్ర గాయాలు కావడంతో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఇద్దరు యువకులు మృతిచెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మృతులకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని, తీవ్ర గాయాలైన యువకుడు కళ్యాన్‌కు మెరుగైన చికిత్స అందించాలని మంత్రి వైద్యులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కేంద్రంలో ఇద్దరు యువకులు మృతిచెందడంతో విషాదం నెలకొంది.








# ఏటూరునాగారంలో ఘనంగా 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఏటూరునాగారం, జనవరి 26(మేజర్ న్యూస్ సూర్య ): ఏటూరునాగారం మండల కేంద్రంలో, శుక్రవారం 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఐటీడీఏ లో పీవో అంకిత్, ఎమ్మార్వో కార్యాలయంలో ఖాజా మొయినోద్దీన్, పోలీస్ స్టేషన్లో ఏఎస్పీ సంకీర్త్, సీఐ మండల రాజు,ఎసై కృష్ణ ప్రసాద్,అటవీశాఖ కార్యాలయంలో డిఆర్వో నరేందర్, ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు అఫ్జల్ పాషా,ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, అధ్యక్షుడు బచ్చు. సతీశ్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు చిటమట రఘు,డ్రైవర్స్ యూనియన్ ల తరపున, పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయులు ,గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఈసం.రామ్మూర్తి, ఆయా అంగన్వాడీ కేంద్రాల్లో, వైద్యశాలల్లో,బస్టాండ్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్,,పతాక ఆవిష్కరణ చేశారు. వాడవాడలా ముచెన్నల జెండా రెప రెప లాడింది. వందన గీతం ఆలపించారు.అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఐటీడీఏ కార్యాలయంలో విద్యార్థులచే ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శన కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది.ఇట్టి కార్యక్రమంలో పీవో అంకిత్, ఏపీవో వసంత రావు, సిఐ రాజు,ఎసై కృష్ణ ప్రసాద్,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో తహసిల్దార్ ఎంపీడీవో పూజలు



గణపురం, జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో గురువారం గణపురం తహసిల్దార్ మురలీధర్ రావు, ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతి లు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు నరేష్ వారిని సాదరంగా ఆహ్వానించి అర్చన ,అభిషేకం నిర్వహించిన అనంతరం. ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేసి శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. వీరి వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ దేవేందర్, సిబ్బంది తిరుపతి గౌడ్ తదితరులు ఉన్నారు.





**మేడారం మహా జాతరలో పోలీసుల సేవలను, గుర్తించేలా చిత్రలేఖన పోటీలలో రెండవ బహుమతి పొందిన**

## ఏటూరునాగారం విద్యార్థిని వెన్నెల



ఏటూరునాగారం జనవరి 26 ( మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల జాతర, ఈ ఏడాది ఫిబ్రవరి 21 నుండి 24 వరకు జరగనుంది. కాగా ఈ మహా జాతరలో పోలీసుల సేవలు హర్షనీయం. జిల్లా ఎస్పీ శబరిష్, జిల్లాలోని పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు, మహా జాతరలో పోలీసుల సేవలను గుర్తించేలా చిత్రలేఖన పోటీలు రెండు రోజుల క్రితం నిర్వహించారు. ఈ చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతులుగా మొదటి బహుమతి 5000, రెండవ బహుమతి 3000, మూడవ బహుమతి 2000గా ప్రకటించారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవ సందర్భంగా పోటీలలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థుల చిత్రలేఖనను పరిశీలించిన పోలీసు ఉన్నతాధికారులు. మొదటి బహుమతి మల్లంపల్లి మండలం కోయగుడ పాఠశాలకు చెందిన అకిరా గెలుపొందింది. రెండవ బహుమతి ఏటూరునాగారం జడ్.పి.హెచ్.ఎస్ పదవ తరగతి చదువుతున్న, విద్యార్థిని చిదురాల వెన్నెల గెలుపొందింది. గెలుపొందిన నగదును జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,చేతుల మీదుగా శుక్రవారం అందజేసి అభినందనలు తెలియజేశారు.

## గాంధీ వేషధారణలో ఆకట్టుకున్న విద్యార్థి..!



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గాంధీ వేషధారణలో చిన్నారి బాలుడు పలువురిని ఆకట్టుకున్నాడు. శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని చెన్నారావుపేట గ్రామానికి చెందిన తోట రవిబాబు కుమారుడు రియాన్స్ నందన్ నర్సరీ చదువుతున్న బాలుడు గాంధీ వేషధారణను వేసి పలువురిని అలరించాడు.

## త్రివర్ణ పతాక రూపంలో కోటగుళ్ల గణపేశ్వరుడు



గణపురం, జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య:గణతంత్ర దినోత్సవ పర్వదినాన్ని పురస్కరించుకొని గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శుక్రవారం స్వామివారిని త్రివర్ణ పతాక రూపంలో కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. శుక్రవారం ప్రత్యేక రుద్రాభిషేకం అనంతరం సుమారు రెండు గంటలపాటు స్వామి వారిని పరిరక్షణ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అలంకరించగా పెద్ద ఎత్తున ఆలయానికి వచ్చిన భక్తులు త్రివర్ణ పతాక రూపంలో ఉన్న గణపేశ్వరున్ని దర్శించుకున్నారు.

# జాతీయ జెండా ఎగరవేసిన తహసిల్దార్




చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం చెన్నారావుపేట తహసిల్దార్ ఫణి కుమార్ జాతీయ జెండాను ఎగరవేశారు.

## సొసైటీ ఆవరణలో జాతీయ జెండా ఎగరవేసిన ముద్దసాని



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో శుక్రవారం సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి జాతీయ జెండాను, సొసైటీ సీఈవో చిట్టె రవి సహకార జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ చింతకింది వంశీ, సొసైటీ డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## శారదా విద్యాలయంలో అంగరంగ వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



పరకాల, జనవరి 26, సూర్య న్యూస్: పరకాల పట్టణంలోని ప్రముఖ విద్యాలయం అయిన శారదా విద్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం అంగ రంగ వైభ వంగా నిర్వహిం చారు. వేడుకలకు ముఖ్య అతిథిగా గండ్ర ఉమాదేవి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాఠశాల ప్రిన్సిపల్, డైరెక్టర్ మార్క సత్యనారాయణ పాల్గొని దేశం గూర్చి, పిల్లల కర్తవ్యం, గణతంత్ర రాజ్యం గొప్పతనం గూర్చి వివరిం చారు. పాఠశా ల విద్యార్థినీ, విద్యా ర్థులు కార్యక్రమంలో భాగంగా సంగీత, సాహిత్య గాత్రములతో తమ ప్రతిభను కొనసాగించారు. చిన్నారుల ఉపన్యాసా లతో గణతంత్ర రాజ్యం యొక్క గొప్ప తనాన్ని చాటారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు పాల్గొన్నారు.





# జిల్లా ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న విద్యా శ్రీ

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): జిల్లా ఉత్తమ ఉద్యోగి అవార్డును మండల సర్వేయర్ విద్యా శ్రీ అందుకున్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య జిల్లా ఉత్తమ ఉద్యోగి అవార్డును ప్రశంస పత్రాన్ని అందించి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న సర్వేయర్ విద్యాశ్రీని తహసిల్దార్ ఫణికుమార్, సీనియర్ అసిస్టెంట్ రవికుమార్, జూనియర్ అసిస్టెంట్ అంజద్ ఖాన్, గిర్దావర్ స్వామి, రెవెన్యూ సిబ్బంది, తదితరులు అభినందించారు.

## ఘనంగా 75వ గణతంత్ర వేడుకలు



మలహర్ రావు జనవరి 26 మేజర్ న్యూస్ ( సూర్య): మండల కేంద్రమైన తాడిచెర్ల లోని తహశిల్దార్, మండల పరిషత్, కొయ్యూరు రక్షక బట నిలయం, పిఏసిఎస్ కార్యాలయం, కొయ్యూరు అటవీశాఖ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రము, బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎంఆర్ కంపెనీ, అన్ని గ్రామపంచాయతీల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రైవేట్ పాఠశాలలు వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మూడు రంగుల ముువ్వెన్నెల జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మలహర్ రావు, జడ్పిటిసి అయిత కోమల రాజిరెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ నరసింహమూర్తి, తాడిచర్ల పంచాయతీ సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, ఉపసర్పంచ్ ఇందారపు చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కేసారపు చంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందారపు శివకుమార్ యువజన నాయకులు ఇందారపు ప్రభాకర్ బీర్నేని దుర్గ ప్రసాద్ సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి ఎస్ఎంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



భూపాలపల్లి రూరల్ జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య: కొత్తపల్లి ఎస్ఎం గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా బి.ఆర్.ఎస్ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు తరాల విజేందర్₹ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఏసి చైర్మన్ ఆలేటి సదానందం కొత్త పెల్లి ఉపసర్పంచ్ మర్రి స్వప్న-శంకర్ వార్డ్ సభ్యులు కాపరబోయిన రాకేష్ మాజీ ఉపసర్పంచ్ ముత్యాల రాజు ,మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు నాలిక రవి, మంతెన స్వామి, సీనియర్ నాయకులు మోతే హరినాథ్, మా దాసు కమలాకర్, గోల్కొండ సంపత్, తాగంప కేశవులు, ఎలగొండ రవి, తాగంప రఘు,దేవేందర్, కంకణాల రవి, కంకటి అరుణ్, సంతపురి రవి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి సీతక్క

### మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించిన మంత్రి డాక్టర్ దనసరి సీతక్క

ములుగు, సూర్యప్రతినిధి జనవరి 26 (మేజర్ న్యూస్): గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం ఏర్పాట్లు చేస్తుండగా విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన వారికి గాయపడ్డ వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క హామీ ఇచ్చారు. 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ములుగు జిల్లా కేంద్రానికి చెందిన బొడ అంకిత్ కుమార్, ల్యాడ విజయ్, బోడ కళ్యాణ్ చక్రి లు జాతీయ జెండా పోలు కరెంట్ తీగలకు తాకి ప్రమాదంలో గాయపడగా బొడ అంకిత్ కుమార్, ల్యాడ విజయ్ లు మరణించగా కళ్యాణ్ చక్రి స్వల్ప గాయాలు కావడం తో వారిని ములుగు జిల్లా హాస్పటల్ కు తరలించగా హుటాహుటిన హస్పట్లకు చేరుకొని బాధిత కుటుంబాలను పరామర్శించి మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 5 లక్షల ఎక్స్ గ్రేషియ తో పాటు తక్షణ సహాయం 10 వేల ఆర్థిక సాయం అందించిన మంత్రి సీతక్క అందజేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ వేడుకలు జరిగేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ ఘటన దురదృష్టకరమని, బాధిత కుటుంబాలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుంది



మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ గాయపడిన కల్యాణి చక్రి కి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు





# తండ్రి జ్ఞాపకార్థం తనయుడు దాతృత్వం...!

### ఉప్పరపల్లి విద్యార్థులకు రూ.20 వేలు వితరణ చేసిన మహ్మద్ హఫీజ్

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల క్రీడోత్సవాలకు బహుమతుల నిమిత్తం గ్రామానికి చెందిన మహమ్మద్ హఫీజ్ తన తండ్రి మహమ్మద్ అంకూస్అలీ( మాజీ విఆర్ఓ) జ్ఞాపకార్థం రూ. 20వేలను వితరణ చేశాడు.ఈ సందర్భంగా ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు టి. జయ అధ్యక్షతన జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గ్రామ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీ చెరుకుపల్లి విజేందర్ రెడ్డి, పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్ కాసాని రవి, అబ్దుల్ కలాం ఫౌండేషన్ అధ్యక్షులు మహమ్మద్ భాషుమియా పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కన్న తండ్రి జ్ఞాపకార్థం తాను చదివిన పాఠశాల విద్యార్థులకు సేవా దృక్పథంతో రూ. 20వేలను వితరణ చేసిన హఫీజ్ సేవలను కొనియాడారు. దాతల సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొంటున్నారని తెలిపారు.గ్రామ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ వీర్ గాథా పురస్కారానికి ఎంపికై కేంద్ర మంత్రుల చేత ప్రశంసలు పొంది రిపబ్లిక్ డే దినోత్సవం లో పాల్గొన్న కాసాని కీర్తి ప్రసన్న, గైడ్ టీచర్ మాధవి ఉప్పరపల్లి కీర్తి కిరీటాన్ని ఢిల్లీ పై ఎగరేసారని కొనియాడారు.ఎంపీటీసీ విజేందర్ రెడ్డి మాట్లాడుతూ మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలను అభివృద్ధి చేశామని పెండింగ్ పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు.ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వాడవాడలా ప్రభాతభేరి నిర్వహించి, దేశభక్తి నినాదాలను చేసుకుంటూ పతాకావిష్కరణ కార్యక్రమాలలో పాల్గొన్నారు. గాంధీ , అంబేద్కర్ ,నెహ్రూ, ఝాన్సీ లక్ష్మీబాయి,భారతమాత వేషధారణ చేసి ఆకట్టుకున్నారు.బహుమతి ప్రధానోత్సవ దాత ఎండి. హఫీజ్ ను మరియు అబ్దుల్ కలాం ఫౌండేషన్ అధ్యక్షుడు భాషుమియా ను ఘనంగా సత్కరించారు.వివిధ క్రీడాంశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 250 బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, మమత, సుందర్, మురళి, పిఈటి రవీందర్, మోహన్ రావు, కృష్ణ, పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు, వివిధ యువజన సంఘాల సభ్యులు పాల్గొనగా సమన్వయకర్తగా పిన్నింటి బాలాజీ రావు వ్యవహరించారు.





### 75 సంవత్సరాల రిపబ్లిక్ డే సందర్భంగా ఎల్కతుర్తి మండలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

### జాతీయ జెండా ఎగరవేసిన సర్పంచ్ మల్లయ్య



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సర్పంచ్ కుండె మల్లయ్య జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

### పిహెచ్‌సిలో జాతీయ జెండా ఎగరవేసిన వైద్యాధికారిని



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య (పి హెచ్ సి) ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వైద్యాధికారిణి సరోజ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



జనగామ ప్రతినిధి జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య): మన జాతిపిత మహాత్మా గాంధీ, బాలగంగాధర్ తిలక్, భగత్ సింగ్,సుభాష్ చంద్రబోస్, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్, వంటి ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా 1947 ఆగస్టు 15న మన దేశానికి స్వతంత్రం లభించింది, ప్రజాస్వామ్యం సామ్యవాదం లౌకికవాదం పునాదిగా మన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం 1950 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చింది, గణతంత్ర దినోత్సవం గొప్ప జాతీయ పండుగ, స్వాతంత్ర్య సాధన కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ఎందరో స్వతంత్ర సమరయోధులను త్యాగమూర్తులను రాజ్యాంగ నిర్మాతలను ఈ సందర్భంగా స్మరించుకుందాం, వారి త్యాగాల ఫలితంగా నేడు మనం గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నాం, స్వతంత్ర సాధనకు పోరాడిన త్యాగదనులందరికీ జోహార్లు అర్పిస్తున్నాను,వేడుకలకు హాజరైన ్కో చైర్ పర్సన్ భాగ్య లక్ష్మి, శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, కడియం శ్రీహరి, అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్,ృఇ్క సీతారాం, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డిఓలు మురళికృష్ణ, రామ్మూర్తి, జెడ్పీ సిఇఓ అనిల్కుమార్, కలెక్టరేట్ ఏఓ రవిందర్, డిఆర్డిఓ మొగులప్ప, సిపిఓ ఇస్మాయిల్, జిల్లా పౌరసరఫరాల అధికారి రోజారాణి, జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదతరులు పాల్గొన్నారు,సాంస్కృతిక



ప్రదర్శనల అనంతరం.వివిధ శాఖలలో ఉత్తమ ప్రతిభ ను కనబరిచిన అధికారులకు, సిబ్బంది కి, జిల్లా కలెక్టర్ సి .హెచ్. శివలింగయ్య , డిసిపి, అదనపు కలెక్టర్ల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందించారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థుల అందరికి పార్టీసీపేషన్ సర్టిఫికెట్ లను.ప్రత్యేకంగా అంగన్వాడీ పిల్లలకు 15 మందికి వాటర్ బాటిల్ బహుకరణ చేసారు.మైత్రేయ కళాక్షేత్రం కూచిపూడి విద్యార్థులను కలెక్టర్ గారు శాలువా తో సత్కరించారు ఈ వేడుకలకు హాజరైన స్వాతంత్ర సమర యోధులు లింగాల ఘనపురం మండలం, కళ్లెం గ్రామం కు చెందిన బహుదూర్ సింగ్ ను శాలువా తో జిల్లా కలెక్టర్ సి.హెచ్. శివలింగయ్య గారు సత్కరించారు. పోలీస్,ృషి్ జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ , హార్టికల్చర్, ఐఖ్రఖి, పాడి పరిశ్రమాభివృద్ధి/ సహకార సంస్థ, చేనేత / పాడి పరిశ్రమాభివృద్ధి /సహకార సంస్థ, పౌర సరఫరా శాఖ, వ్యవసాయ శాఖ , అటవీ శాఖ, జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ, మత్స్య శాఖ,విద్య శాఖ, ప్రజాపాలన (స్పెషల్ ), జిల్లా పర్యాటక శాఖ, పశు వైద్య పేదరిక నిర్మూలన శాఖ, మెప్మా, ప్రొహిబిషేన్ ఎక్సైజ్ శాఖ తదితర శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ లను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు రోహిత్ సింగ్, పింకేష్



కుమార్ గార్లు తిలకించారు,జనగామ బస్ డిపోకు కేటాయించిన నూతన బస్సును అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పింకేష్ కుమార్, డిసిపి సీతారాం తో కలిసి జిల్లా కలెక్టర్ శివలింయ్య ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో డిపోమేనేజనర్ జోష్న్న, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు, సూర్య ప్రతినిధి జనవరి 26 (మేజర్ న్యూస్) : ప్రభుత్వ మార్గదర్శకాల అనుగుణంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను తంగేడి మైదానంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ ప్రసంగించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి ప్రసంగించారు.గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా స్వాతంత్ర సమరయోధులు ఘనంగా సన్మానించారు.చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు బహూకరించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పి షబరిష్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి. శ్రీజ, ఓఎస్డి అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ రెవిన్యూ డి. వేణు గోపాల్, అదనపు ఎస్పీ సదానందం, ఆర్డిఓ కే. సత్యపాల్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమరయోధుల త్యాగ ఫలం.. నేటి గణతంత్ర సంబరం

ములుగు, సూర్యప్రతినిధి జనవరి 26 (మేజర్ న్యూస్): ఎంతోమంది త్యాగాల ఫలితంగానే నేడు గణతంత్ర దినోత్సవాన్ని దేశం మొత్తం సంబరంగా జరుపుకుంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, గాంధీ పార్క్ ఎదుట, డీసీఎం యూనియన్ ఆధ్వర్యములో 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను శుక్రవారం రాష్ట్ర మంత్రి సీతక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులను, త్యాగమూర్తులను స్మరిస్తూ సెల్యూట్ చేసే రోజు కూడా ఇదే నని సీతక్క అన్నారు. అమర వీరుల త్యాగాలను గుర్తుతెచ్చుకుంటూ.. మన గుండెల్లో నిండిన దేశభక్తిని చాటుతూ.. సగర్వంగా మన భరతమాతకు వందనాలు తెలుపుకుందాం అని కోరారు. ప్రభుత్వం పారదర్శక పాలన అందించడానికి, ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలనేదే ప్రభుత్వ లక్ష్యం. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం 2023 డిసెంబర్ 28వ తేదీ నుండి 2024 జనవరి 6వ తేదీ వరకు, 8 రోజుల





పాటు నిర్వహించిందని, రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ఇప్పటికే పకడ్బందీగా అమలు చేస్తుందని వివరించారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా మిగతా పథకాలైన రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, చేయూత పథకాల కోసం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించి అర్హులైన ప్రజల నుండి 2 లక్షల 50 వేల 367 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయడం జరిగింది. మహిళలకు మహాలక్ష్మి పథకం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యాచరణతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుంది. మహిళా సంక్షేమంలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలు, బాలికలు, ట్రాన్స్జెండర్లు రాష్ట్రంలోని ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఆర్టీసీ బస్సుల్లో జీరో టికెట్ ఆధారంగా ఉచితంగా ప్రయాణించేందుకు 2023 రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రారంభించడం జరిగింది అని, మిగితా సంక్షేమ పథకాలు త్వరలోనే అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పోలీస్ కమిషనరేట్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




హనుమకొండ సూర్య ప్రతినిధి జనవరి 26, మేజర్ న్యూస్: 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ పరిపాలన భవన ప్రాంగణంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ గీతం అలపించిన అనంతరం పోలీస్ కమిషనర్ సాయుధ పోలీసుల గౌరవందనాన్ని స్వీకరించిన అనంతరం అధికారులు, సిబ్బంది, చిన్నారులకు మితాయిలను అందజేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సేవా, ఉత్కృష్ట పతకాలకు ఎంపికైన పోలీస్ అధికారులు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పతకాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు దాసరి మురళీధర్, అబ్దుల్బారీ, ట్రైనీ ఐపిఎస్ శుభం నాగ్, అదనపు డిసిపిలు రాగ్యానాయక్,సంజీవ్తో పాటు కమిషనరేట్ కార్యాలయములో విధులు నిర్వహిస్తున్న ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు, ఇతర పోలీస్, పరిపాలన సిబ్బంది పాల్గోన్నారు.





# బిఆర్ అంబేద్కర్, గాంధీజీల కృషి మరవకూడదు

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల, జనవరి 26, సూర్య న్యూస్: ప్రపంచ స్థాయిలో భారత దేశం గుర్తింపు గౌరవం పొందడం వెనుక రాజ్యాంగ వ్యవస్థ ను ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ , గాంధీజీల కృషి మరవ కూడదని వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితమై పని చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు.శుక్రవారం 75 గణతంత్ర దినోత్సవం సందర్భంగా పరకాల అమరధామమంలో, ఎమ్మెల్యే క్యాం పు కార్యాలయంలో నిర్వహిం చిన వేడుకల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్ని జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

## హామిల అమలుకు ప్రత్యేక కార్యచరణ

## గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు



హనుమకొండ, జనవరి 26, మేజర్ న్యూస్: గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యుల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆవరణలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేముల నాగరాజు జాతీయ జెండా ఎగుర వేశారు. అనంతరం వేముల నాగరాజు మాట్లాడుతూ గత కమిటీ లెక్కలు సరిగా ఇవ్వకపోవడం, గత కమిటీ ఒక్క రూపాయి కూడా మిగిల్చలేదని అలాంటి పరిస్థితిలో తాము పరిపాలన చేపట్టామన్నారు. గత కమిటీ పాలనలో కొన్ని అవకతవకకలు జరిగాయని వాటిని సరిదిద్దటం కోసం యూనియన్ నేతలతో కలిసి పూర్వ కమిటీతో చర్చించేందుకు దాదాపు 8 నెలల సమయం వృధా అయిందని చెప్పారు. తరువాత అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ తదితర కారణాలతో సభ్యులకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడంలో కొంత అలస్యం జరిగిందన్నారు. ప్రెస్ క్లబ్ ఆదాయాన్ని పెంచడం సభ్యులకు పంచడం కోసం పూర్తి పారదర్శక పాలన కొనసాగి స్తున్నామన్నారు.ప్రెస్క్లబ్ ఆదాయాన్నిపెంచడం , సభ్యులకు పంచడం కోసం పూర్తి పారదర్శక పాలన కొనసాగిస్తున్నామన్నారు. ఎన్నికల హామీలను ఫిబ్రవరి నుంచి అమలుకు కార్యచరణ రూపొందిస్తామని వేముల నాగరాజు పేర్కొ న్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి ప్రెస్క్లబ్ కమిటీ ప్రత్యేకంగా రూపొందించిన గుర్తింపు కార్డులను కూడా అందచేస్తామన్నారు. గౌరవ సభ్యులకు జవాబుదారిగా ఉంటామని వేముల నాగరాజు తెలి పారు. దాసరి కృష్ణారెడ్డి, మదన్ మోహన్ లు మాట్లాడారు. కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, అల్లం రాజేష్, యాంసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి లక్ష్యసాధన కోసం కృషి చేయాలి



## జాతీయస్థాయి పాఠశాల సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం

## ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలి

## కావేరి సీడ్ అధినేత గుండవరం వెంకట భాస్కరరావు

భీమదేవరపల్లి, జనవరి 26 (సూర్య మేజర్ న్యూస్): ప్రతి విద్యార్థి లక్ష్యసాధన కోసం కృషి చేయాలని , విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఆర్థికంగా సదుపాయాలు కల్పిస్తానని కావేరి సీడ్ అధినేత గుండవరం వెంకట భాస్కర్ రావు అన్నారు. శుక్రవారం గటనర్సింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో 75వ గణతంత్ర వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా భాస్కరరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయిలో పాఠశాల సౌకర్యాలు కల్పించి విద్యార్థుల ఉన్నత చదువుల కోసం కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు, తల్లిదండ్రుల సమావేశాలకు తప్పకుండా హాజరు కావాలని ఆయన సూచించారు. అంతకుముందు పాఠశాలలో విద్యార్థులచే ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని ఆకట్టుకున్నాయి. అనంతరం గణతంత్ర వేడుకలు పురస్కరించుకొని నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు భాస్కరరావు చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, గ్రామ సర్పంచ్ చంద్రకళ తిరుపతిరావు, ముల్కనూర్ ఎస్సై సాయిబాబు గ్రామ ఉపసర్పంచ్ బిగ్ బాషా, సూపర్వైజర్ రణధీర్ రెడ్డి , రామ్ గోపాల్ రావు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## రెపరేపలాడిన మువ్వేన్నల జెండా



మహాదేవపూర్. జనవరి 26, మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండలంలోని పలు గ్రామాల్లో మువ్వేన్నల జెండాలు రెపరేపలాడాయి.75వ గనతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మహాదేవపూర్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పి. లక్ష్మి రాజయ్య, మండల పరిషత్ కార్యాలయం లో రవీంద్రనాథ్.పోలీస్ సర్కిల్ కార్యాలయం లో సి ఐ కిరణ్, సామజిక వైద్యాశాలలో డాక్టర్ చంద్రశేఖర్, ఐ సి డి ఎస్ లో సి డి పి ఓ రాధికా రెడ్డి,ఎస్ టి ఓ లో జీవన్ రెడ్డి,సింగిల్ విండో లో చల్ల తిరుపతి రెడ్డి,ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల లో పలు పార్టీ కార్యాలయాల్లో పాటు జీప్ ఆటో స్టాండ్, నెహ్రూ యూత్ క్లబ్ లో మువ్వేన్నల జాతీయ జండా ను ఆవిష్కరించారు.ఈ పతక ఆవిష్కరణలో జడ్పీటీసీ గుడాల అరుణా శ్రీనివాస్ ఎంపీపీ రాణిరామారావు,ఎంపీటీసీలు సర్పంచ్ లు పలు పార్టీ నాయకులు, యూత్ సభ్యులు, అధికారులు కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు

### ఉత్తమ అవార్డు పొందిన ఎస్సై ప్రసాద్

ఆత్మకూరు :జనవరి ;26, (సూర్య న్యూస్): ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎస్సై ప్రసాద్, బట్టు నరేష్ ఉత్తమ అవార్డులను అందుకున్నారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు, ప్రతిభ కనబరిచిన ఎస్ఐ ప్రసాద్, పోలీస్ కానిస్టేబుల్ బట్టు నరేష్ లు హనుమకొండ పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్స్ గ్రౌండ్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ల చేతుల మీదుగా ఉత్తమ అవార్డులను అందుకున్నారు. కాగా అవార్డు గ్రహీతలకు ఆత్మకూరు సిఐ రవిరాజు, పోలీస్ సిబ్బంది, మండల అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు ఆయా పార్టీల నాయకులు, ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## పంచాయతీ పాలక వర్గానికి సన్మానం



మహాదేవపూర్. జనవరి 26. మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండలం చంద్రుపల్లి గ్రామ పంచాయతీపాలక సభ్యులను యువ చైతన్య యూత్ బృందం ఘనంగా సన్మానించారు,75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని యువ చైతన్య యూత్ అధ్యక్షులు కొండగొర్ల సంతోష్,యూత్ సభ్యులు 3వ వార్డు మెంబెర్ జాడి రాజసడవలి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ జాడి సురేందర్, ఉప సర్పంచ్ ఎలాది ఇంద్రసేన, పంచాయతీ కార్యదర్శి రమేష్, వార్డు సభ్యులు జాడి రాజసడవలి, కోడిపే బాపు, మల్టీ పర్పస్ వర్కర్స్ దుర్గం జగదీష్, కుడిమెత సమ్మయ్య, కుందారపు రమేష్ లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బుడే లింగయ్య, గోమాస రాజశేఖర్, గోమాస సతీష్, కొండగొర్ల రాజేంద్రప్రసాద్,జాడి రాజేందర్, గోమాస ప్రవీణ్, గోమాస శ్రీనివాస్, మంచినీళ్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాజ్యాంగ చట్టాల ఫలితమే..

# గణతంత్ర్య దినోత్సవ వేడుకలు

### అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాల వితరణ

### దళిత నేత లింగాల రామయ్య

మహాదేవపూర్. జనవరి 26. మేజర్ న్యూస్ సూర్య: అంబేద్కర్ రచించిన రాజ్యాంగ చట్టాల ఫలితమే దేశంలో గంతంత్ర్య వేడుకలని దళిత నేత లింగాల రామయ్య అన్నారు, శుక్రవారం నాడు మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ మరియు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగిన గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన భారత రాజ్యాంగ నిర్మాత డా'బీ ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను ప్రజాప్రతినిధులకు, అధికారులకు ,నాయ కులకు ఉచితంగా పంపిణీ చేశారు.అంబేద్కర్ రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి26 న ప్రతి సంవత్సరం గణతంత్ర్య దినోత్సవంగా జరుపుకుంటున్నామని,అంబేద్కర్ కృషి ఫలితమే భారత రాజ్యాంగ చట్టాలు భారతదేశం ఒక గణతంత్ర్య వ్యవస్థగా మనగలుగు తుందని లింగాల రామయ్య అన్నారు.అంబేద్కర్ చేసిన కృషి,ఆయన జీవితం గురించి భవిష్యత్తు తరాలకు తెలువాల్సిన అవసరం ఉందని ఈ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.ప్రపంచానికి జ్ఞానం అందించిన ఒక మహనీయుని చరిత్ర పుస్తకాలు అందరూ చదవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఒక గణతంత్ర్య రాజ్యం కు ప్రతి రూపమే గ్రామ పంచాయతీలు అని,పరిపాలించడానికి అనుకూలమైన చట్టాలు రూపొందించిన అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడు అని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్ పంచాయతీ పాలకవర్గ సభ్యులు,గ్రామ పెద్దలు,సీనియర్ మండల నాయకులు,మహిళా నేతలు,యువకులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.





## సర్పంచ్ శ్రీపతిబాపును సన్మానించిన ఉపాధ్యాయులు

మహాదేవపూర్. జనవరి 26. మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతి బాపు ను ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు, శుక్రవారం నాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సర్పంచ్ జాతీయ అవార్డు అందుకున్న తొలిసారిగా సర్పంచ్ శ్రీపతిబాపు అభినందిస్తూ పాఠశాల ఉపాధ్యాయులు శాలువా తో ఘనంగా సన్మానించారు.సర్పంచ్ చేసిన కృషి గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అవార్డు అందజేయడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఎస్ ఎం సి చేర్మెన్ నల్లబుగా ధర్మయ్య, ప్రధానో పాధ్యాయులు కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు మడ్క మధు, అశోక్.సతీష్.తదితరులు పాల్గోన్నారు.

## కోర్టు ప్రాంగణంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



భూపాలపల్లి టౌన్ జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య: జిల్లా కోర్టు ప్రాంగణంలో గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. జిల్లా ప్రధాన న్యాయమూర్తి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్ట్ ప్రాంగణంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రా రావు అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏదులాపురం శ్రీనివాస్, కార్యదర్శి పగడాల ఆనందరావు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావాణి, సూపరింటెండెంట్లు రమేష్ , ఈశ్వర్ , సదానందం , కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



నర్మెట్ట, జనవరి 26 (మేజర్ న్యూస్ సూర్య ): నర్మెట్టమండల కేంద్రం తో పాటు ఆయా గ్రామాలలో శుక్రవారం 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో మహిపాల్ రెడ్డీ, ఎంపీడీవో కార్యాలయంలో ఖాజా మొయినోద్దీన్, పోలీస్ స్టేషన్లో సీఐ సాయి రమణ , ఎస్సై కన్నేబోయిన సతీష్,కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గంగం నరసింహారెడ్డి,డ్రైవర్స్ యూనియన్, పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయులు ,గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్లు , ఆయా అంగన్వాడీ కేంద్రాల్లో, సబ్ స్టేషన్ కార్యాలయంలో ఏఈ నరసింహులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేష్ , ఆటో యూనియన్, మహిళా సంఘాలు, పిఎసిఎస్ లో చైర్మన్ ఉపేందర్ రెడ్డి, ఉషాశ్రీ మండల సమైఖ్య కార్యాలయంలో అధ్యక్షురాలు, హామాలిసంఘం, సిపిఎం పార్టీ, నాయి బ్రాహ్మణ ఆధ్వర్యంలోపతాక ఆవిష్కరణ చేశారు.వాడవాడలా మువెన్నల జెండా రెప రెప లాడింది. వందన గీతం ఆలపించారు.అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆయా పాఠశాలలో విద్యార్థులచే ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శన కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జెడ్పిటిసి మాలోతు శ్రీనివాస్, జెడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండిగౌస్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి,ఎంపీఓ అరవింద్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నక్కల గట్టయ్య, ఎంపీటీసీలు కళ్యాణం మురళి, రామస్వామి,గాదే జోజి రెడ్డి,సర్పంచ్ ఆమెడప్ కమలాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గాదె మోహన్ రెడ్డి, కాంగ్రెస్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన రామకృష్ణ ,నక్కల రవి, సిపిఎం మండల కార్యదర్శి ప్రజ్ఞాపురం నరసింహులు, ఏపిఎం రవి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, సిబ్బంది, వివిధ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఆత్మకూరు జనవరి 26 (సూర్య న్యూస్): 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆత్మకూరు మండల కేంద్రంలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం గణ తంత్ర దినోత్సవాన్ని ఆత్మకూరు తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, పోలీస్ స్టేషన్లో సిఐ రవిరాజు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుమలత రజనీకర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, మండలంలోని కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, పార్టీలకు చెందిన అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు, అదేవిధంగా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు మువ్వన్నెల జెండా పండుగను ఘనంగా జరుపుకున్నారు.

### అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో

## గణతంత్ర దినోత్సవ వేడుకలు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని లింగాపురం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మైదం అనిల్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు సభ్యులు బరిగల రాములు, అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు తిక్క ప్రభాకర్, కార్యదర్శి నమిండ్ల విక్రమ్, కుల పెద్దలు నమిండ్ల యాకయ్య, నమిండ్ల కట్టమల్లు, యూత్ నాయకులు ముదిగొండ చంద్రమౌళి, నమిండ్ల రాజు, తిక్క కళ్యాణ్ కుమార్, బొక్కల అనిల్, మేకల స్వామిదాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

### పిఏస్సిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్



ఆత్మకూర్ జనవరి 26, (సూర్య న్యూస్): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేసి 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం రైతులకు గ్రామ ప్రజలకు మిఠాయి పంపిణీ చేశారు. మండలంలో వివిధ గ్రామ సర్పంచులు గ్రామపంచాయతీ కార్యాలయంలో, ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ ప్రభాకర్ గౌడ్, సొసైటీ డైరెక్టర్లు రేవూరి జయపాల్ రెడ్డి,బూర రాజేందర్,దుగ్యాల శ్రీనివాస్, పరికి పుష్ప, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, కాంగ్రెస్ జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజ్, అల్వాల రవి,సీఈఓ, సురేష్, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య): భారత 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కమిషనర్. షేక్ రిజ్వాన్ బాషా, పాల్గొన్న కార్పొరేటర్లు, బల్దియా లోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు.

## ఆదర్శలో పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



కాటారం, జనవరి 26, మేజర్ సూర్య న్యూస్: మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన ఫరేడ్ కార్యక్రమాలు, విద్యార్థులు చేసిన కోలాటా నృత్యా లు అలరించాయి. జాతీయ నాయకుల వేషధారణలతో చిన్నారులు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాం డెంట్ కోమల్ ప్రీత్ కౌర్ లు విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నర్మెటమండల కేంద్రంలో తాహ సిల్దార్ కార్యాలయంలో త్రివర్ణ జెండాను ఎగరవేస్తున్న తహసిల్దార్ మహిపాల్ రెడ్డి



## కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

భూపాలపల్లి టౌన్ జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య:75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కే. వెంకటేశ్వర్లు మహాత్మ గాంధీ, డా‘బి ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారుజాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు పంపిణీ చేశారు..
ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ ,ఏ.వో మహేష్ తో పాటు పలువురు జిల్లా అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్ అజీమా సన్మానించిన ఉపాధ్యాయులు



మహా ముత్తారం. జనవరి 26. మేజర్ న్యూస్ సూర్య: మహా ముత్తారం మండలం మాదారం గ్రామ సర్పంచ్ అజీమా బేగం కార్యదర్శి కృష్ణవేణిని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు, శుక్రవారం మండలంలోని మాదారం గ్రామలోని ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గత ఐదు సంవత్సరాలు మా పాఠశాలకు అన్ని రకాల సహకారాలు అందించినందుకు గ్రామ సర్పంచ్ అజీమా బేగమును మరియు కృష్ణవేణిని అభినందిస్తూ పాఠశాల ఉపాధ్యాయులు శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రవి, రమేష్, ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ శివరాజం, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మాపై బాధ్యత పెంచింది

### ఉత్తమ అవార్డు గ్రహీత ఎస్ఐ ప్రసాద్



ఆత్మకూరు జనవరి 26, (సూర్య న్యూస్): గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వం తమను గుర్తించి అవార్డు ప్రధానం చేయడం తమపై బాధ్యతలు పెంచిందని ఎస్ఐ ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఎస్ఐ ప్రసాద్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న తనను తన సిబ్బంది కానిస్టేబుల్ రమేష్ ను రాష్ట్ర ప్రభుత్వం విధి నిర్వహణ పట్ల సేవలను గుర్తిం చడం ఆనందదాయకమన్నారు. మున్ముందు తమ విధి నిర్వహణను అంతఃకరణ శుద్ధితో సేవ చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు సిఐ రవిరాజుకు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు

# మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పించే

# మహాలక్ష్మీ పథకాన్ని అమల్లోకి తీసుకవచ్చాం





పరకాల నియోజకవర్గ ప్రయాణికుల సౌకర్యార్థం

పరకాల డిపోకు 30 కొత్త బస్సులు

ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో

ఆనందం వ్యక్తం చేస్తున్న మహిళలు

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

కొత్త బస్సులను జెండా ఊపి ప్రారంభించిన

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల, జనవరి 26, సూర్య న్యూస్: మహిళలకు ఉచిత బస్సు సదుపా యం కల్పించే మహా లక్ష్మీ పథకాన్ని అమల్లోకి తీసుక వచ్చామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. పరకాల ఆర్టిసి డిపోకు కొత్తగా ఏడు బస్సులను కేటాయించగా శుక్రవారం కొత్త బస్సులకు ఎమ్మెల్యే రేవూరి జెండా ఊపి ప్రారంభించారు. బస్సులను స్వయంగా నడిపారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయం లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో అధికారంలోకి రాగానే రెండు ప థకాలను సిఎం రేవంత్రెడ్డి నాయకత్వంలోనికాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పెరిగిన రద్దిని దృష్టిలో పెట్టుకొని ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా కొత్త బస్సులు కేటాయించాలని సీఎం రేవంత్రెడ్డి, టిఎస్ ఆర్టిసి ఎండి సజ్జనార్ లను కోరగా పరకాల నియోజకవర్గమైన పరకాల డిపోకు 30 కొత్త బస్సులను కేటాయించినట్లు చెప్పారు. ప్రస్తుతం 7 కొత్త బస్సులు రాగా వాటిని ప్రారంభించినట్లు తెలిపారు. త్వరలో మిగితా కొత్త బస్సులు కూడా వస్తాయని పేర్కొన్నారు. కొత్త బస్సులు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రజలను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, ఆర్టిసి అధికారులు పాల్గొన్నారు.

## మండల ప్రజా పరిషత్‌లో

## జాతీయ జెండా ఎగరవేసిన ఎంపీడీవో



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎంపీడీవో ఈగల భారతి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాదావత్ విజేందర్, తహసిల్దార్ ఫణి కుమార్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా ఫర్టిలైజర్ అసోసియేషన్

## కార్యాలయం నందు జెండా ఎగరేసిన నాగూర్ల




వరంగల్ ప్రతినిధి మేజర్ న్యూస్ సూర్య జనవరి( 26) ఉమ్మడి వరంగల్ జిల్లా ఫర్టిలైజర్ అసోసియేషన్ కార్యాలయం నందు గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నాగూర్ల వెంకన్న జెండా ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గాయపు ఎలేందర్ రెడ్డి, కిసాన్ సత్యనారాయణ రెడ్డి, సరస్వతి రమేష్, వంశీ రవి, రాజేందర్ రెడ్డి ,కొండల్ రెడ్డి, కొట్టం కుమార్ రెడ్డి ,నరేందర్ రెడ్డి ,వీరారెడ్డి, రామచంద్ర రెడ్డి, తోపాటు 50 మంది డీలర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

# అంగ రంగ వైభవంగా

### శ్రీ సత్య సాయి మందిర్ వార్షికోత్సవ వేడుకలు

### భారీగా తరలి వచ్చిన సాయి భక్తులు



పరకాల, జనవరి 26, సూర్య న్యూస్ : పరకాల పట్టణంలో శుక్రవారం శ్రీ సత్యసాయి మందిర్ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు ఓంకార సుప్రభాతం , 6 గంటలకు పాదాభిషేకం నిర్వహిం చారు. అనంతరం పతకావిష్కరణ అనంతరం శ్రీ సత్య సా యి పల్లకి సేవ మహా నగర సంకీర్తన కన్నుల పండు వగా నిర్వహించగా భక్తులు భారీ సంఖ్యలో హాజరై పల్లకి సేవలో పాల్గొన్నారు . అనంతరం ఆలయంలో భజన కార్య క్రమం నిర్వహించిన అనంతరం నారాయణ సేవలో సాయి భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సాయి భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



రేగొండ జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య: మండలంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగాజరిగాయి. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, స్థానిక పోలీస్ స్టేషన్లో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, గ్రామపంచాయతీ భవనాల్లో వివిధ సెంటర్ల లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఈ మేరకు తిరుమలగిరి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు కూడా అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపిటిసి, మున్నూరు కాపు కుల సంఘం పెద్దలు, అన్ని పార్టీల నాయకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం పోవాలంటే

# ఉన్నత చదువులు చదువుకోవాలి

### పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ



పరకాల, జనవరి 26, సూర్య న్యూస్: పేదరికం పోవాలంటే ఉన్నత చదువులు చదువుకొని తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు ను తీసుక రావాలని పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ అన్నారు. శుక్రవారం పరకాల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో చైర్పర్సన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం చైర్పర్సన్ మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్, పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.